శ్రీమతివాసిరెడ్డి కాశీరత్నం

నాలుగు పేకలు కలిసాయి ఆరు చేతులు అందుకున్నాయి. కొత్తగా టవును నుండి తెప్పించిన పేకముక్కలు . మృదువు బొమ్మల్నుగా చేతుల్లోనుండి జారిపోతున్నాయి. పెరిగిన వ్యామోహంలాగా గాస్ లైటు వుండీవుండీ గస్సు మంటున్నది. మనసులోని చికటిలాగా కాంతిని తప్పించుకుని నీడలు గోడమీదకు ఎగబాకుతున్నాయి.

డాక్టరు హరిప్రసాదు మెత్తగా జారిపోతున్న ముక్కల్ని సెట్టుకుని చకచకా అందరికీ పంచేశాడు. అనక అత్రంగా తన పదమూడు ముక్కల్నూ ఎత్తి చూసుకున్నాడు. క్షణంలో అతని మొహంలో రంగులు మారిపోయాయి.

వారంరోజులనుండీ వరసగా అంతే. ఒక్కటీ సరైన ముక్క రావటంలేదు. అక్కడికీ ఎంతో జాగ్రత్తగా బుర్రంతా పుపయోగించి ఆడుతున్నాడు. ఎవరేమి ముక్కవేసిందీ, ఎప్పుడు వేసిందీ పదిలంగా బుర్రలో దాచుకుంటున్నాడు. అయినా ఎవరో ఒకరు తనకంటే ముందుగా ముక్కల్ని సరిపేస్తున్నారు.

''డాక్టరుగారూ, కాస్త ముక్క బయటికి లాగివ్వండి ఏమిటి సరధ్యానంలో పడ్డారు?''

నవ్వుతూనే తొందర చేశాడు వాసు. డాక్టరు హరి వులిక్కి పడ్డాడు.

నారాయణ జోకు మీదనే విసిరాడు.

''ఇంకా ఏ మసిలాడికైనా ఆపరేషను చేద్దామని ఆలోచిస్తున్నారేమో డాక్టరుగారు.''

''మసిలాడికి పిల్లలులేకుండా ఆపరేషనా?'' మరెవరో అందుకున్నారు.

పేకాట ఆడుతున్నవాళ్లూ, వెనక కూడుకుని చూస్తున్నవాళ్లూ నవ్వుకున్నవారు. ఆ వాళ్లనుమీదుగా ఆకాశంలో కందిపోయింగి వుండిపోయిన హరి మొహం ఆకాశంలో

''హా, [illegible] బాధలు? బన్ని కేసులని చూపించకపోతే పైవాళ్లు వూరుకోరు. మా ఏకలమీద కూర్చుంటారు.''

శ్రీమతి నారాయణ ముక్కలు విసిరేసి లేచి నిల్చున్నాడు హరి. గుడిసెలో నుండి బయటికొచ్చి చూశాడు. ఆకాశంలో నక్షత్రాలు కొత్తగా కొని తెచ్చిన పేకముక్కల్లా మెరిసిపోతున్నాయి. అవు రూపంగా ఎంతకూ అందని జోకర్ ముక్కలా ఆకాశంలో పయనిస్తున్నాడు చందమామ.

రెండు జేబుల్లోనూ చేతులు పెట్టుకుని ముందుకు సాగాడు. ఖాళీ జేబులు ఘల్లుమన్నాయి.

సరధ్యానంగా నడుస్తుంటే కాలికి రాయి తగిలి నెత్తురు చిమ్మింది. ఇస్సురని నిట్టూర్చాడు.

రామమందిరందాకా వచ్చేసరికి జనం వాలామంది కనిపించారు. పురాణ కాలక్షేపం జరుగుతున్నదేమో.

ఏదో శ్లోకం కాస్త గట్టిగానే వినిపిస్తున్నది.

''రామాయణ మనసాయిధ్య కవళ్లై రింద్రియాలు యోగిన.

హరి విసుగ్గా ఆజనం మధ్యగా ముందుకు సాగాడు. వాళ్లంతా అతనివైపే చూస్తున్నారన్న భావం చికాకు కలిగిస్తున్నది.

బహుశ అంతా తనని గురించి చెప్పుకుని గుసగుసలాడుకుంటున్నారేమో.

''ఐ డోంట్ కేర్'' మరింత విసురుగా ముందుకు నడిచాడు.

వెనకనుండి శ్లోకానికి వివరిస్తున్న అర్థం అతన్ని వెంటాడుతున్నది.

''కర్మయోగులు చిత్తశుద్ధి కొరకు ఫలాసక్తి లేకయే శరీరముచేతను, మనసు చేతను, బుద్ధి చేతను, మమత్వ శూన్యమైన ఇంద్రియముల చేతను కర్మలు చేయుచున్నారు. అంగా నిట్ట నిష్కామ కర్మలను చిత్తశుద్ధి కలుగునని భావం.''

శ్లోకార్థం అతని మనస్సును చిరచిర లాడిస్తున్నది.

గబ్బిలాయి వూరు. పురాణాలు చదవటం తప్ప మరేమీ రాదు వీళ్లకు.

ఈ వూరికి కరెంటు లేదు. రోడ్డులేదు. నీళ్లుకూడా పాతాళం నుండి తోడుకోవాలి. క్లీనీం మంచి ఇల్లు కూడా దొరకదు.

ఇల్లంతా పైన బాజు కింద మట్టి. రోజు రోజుకూ ఈవూరిమీద అసహనం పెరుగుతున్నది.

ముక్కు మూసుకుని నీళ్లల్లో మునుగుతున్నట్లుగా వున్నది.

హరిప్రసాదు ఆ రాత్రంతా సక్కమీద దొర్లుతూనే వున్నాడు. బ్రతుకు మరీ బోర్‌గా వుంది.

తెల్లవారి లేచి మళ్లీ ఆ సంగిరి సింగిరినాడి మొహం చూడాలి. వాడు వ్యూస్ చలమాయి. పట్టి జిడ్డు మొహం. వాడికి అరికాళ్లనిండా ఆనెలు. కాళ్లు ఎత్తిఎత్తి వేస్తూ నడుస్తాడు. వాడిని బల్లమీద పడుకోబెట్టి ఆనెలన్నీ కత్తితో కోసిపారేద్దా మనిపిస్తుంది.

కాని వాడినేమీ అనటానికి వీల్లేదు. పేకాటకు కావలసినవుడల్లా వూళ్లో తిరిగి వాడే వడ్డీకి డబ్బు తీసుకొస్తాడు.

వారంరోజుల నుండీ వరసగా వోడిపోతున్నాడు. పోగొట్టుకున్న డబ్బు ఎలా సంపాదించాలనే ధ్యాసతప్ప మరో ధ్యాస వుండటం లేదు.

హరిప్రసాద్‌కి ఆ రాత్రంతా కలత నిద్ర. అతనికి వరసగా జోకర్లు పడిపోతున్నాయి. పేక ముక్క లన్నీ అతనిముట్టూ గిరగిరా తిరుగుతున్నాయి.

• • •

ఆరోజు హాస్పటల్‌కి వెళ్లగానే ముందుగా రూమ్‌లో నారాయణ కనిపించాడు. హరి ప్రసాదు కనుబొమలు ముడిపడ్డాయి.

నిజానికి కన్సల్టింగ్ రూమ్‌లోకి ఇతరు లెవరూ రాకూడదు. పిలిస్తే తప్ప రోగులు కూడా రారు. నారాయణ తిష్ట వేసుకుని కూర్చున్నాడు. మెడపట్టుకుని గెంటుదా మనిపిస్తున్నది హరికి.

కాని వూరుకోక తప్పదు. ఈ రూములో రెండు మూడుసార్లు తానే స్వయంగా దానును కూర్చోబెట్టాడు. ఇపుడు నారాయణను పద్దంటే యోగీ చేస్తాడు.

నేను నీళ్లకు భయపడటం మేమిటి? హరి తనలో తనే విస్తుపోయాడు.

రోగులు క్రమంగా వచ్చి చూపించుకుంటున్నారు. లోపల కూర్చున్న నారాయణను చూసి వాళ్లు విస్తుపోయారు.

నడి వయస్సు స్త్రీ ఒకామె వచ్చింది. రూమ్‌లో నారాయణ కనపడగానే తెల్లబోయి అసలు జబ్బు విషయం చెప్పలేక పోయింది.

ఆడవాళ్లను మొగుళ్లను వల్ల లభించినవీ, కాబ్బులల్లో ప్రాప్తించినవీ ఎన్నో జబ్బులు. అవి అంతకు ముందూ చెప్పలేరు.

అన్నీ తెలిసీ తెలియనట్లు కూర్చున్నాడు హరి.

అతనికి ఏనిమాద మనస్సు లగ్నం కావటం లేదు. సౌకర్యాలు లేని పల్లెటూరికి రాలేనో మొరాయించినభార్యవిరిసిపోతున్నది మనస్సు.

లోగులంతా పోయాక సంచిలో నుంచి ఫీసులు తీసి చూడించాడు నారాయణ.

ఇష్టంలేని పనిలో విసిగిపోయిన హరికి నారాయణ దేవదూతలాగా కనిపించాడు.

మనిషి తనను తాను మరచి పోవటానికి మందుకన్నా మరో మార్గం లేదనుకున్నాడు.

నిషాలో హుషారున్నది. వేడి వున్నది. ఎల్లెటూరికి రానన్న భార్యను మరచిపోవచ్చు. పేకాటలో పోగొట్టుకున్న డబ్బు మనస్సును తొల్చివేయకుండా కాసేపు ఆపవచ్చు.

హాస్పటల్ రూమ్‌లోనే నారాయణ సోడాలు కలిపి అందిస్తుంటే ఎన్ని గ్లాసులు తాగాడో లెక్క తెలియదు హరికి.

కుర్చీలో కూర్చుని ముందుకు తూలిపోతున్నాడు హరి. ఎదురుగా కూర్చున్న నారాయణ కాసేపు దేవదూతలాగా మరోసారి నరకం నుండి నడిచివచ్చిన యమ దూతలా కనిపిస్తున్నాడు.

ఇలాంటి సమయంలో లోపలికిరిగెత్తుకు వచ్చిందా పిల్ల. భయంతో, ఆదుర్దాతో మగలున్నదది.

గొంతులో ఏడుపు మళ్ళు తిరుగుతున్నది.

''డాక్టరుగారు స్పాతముడు వచ్చి పోతున్నాడు. కడుపు నొప్పితో గిల గిల లాడిపోతున్నాడు. త్వరగా రండి''.

హరి తల తిరిగిపోతున్నది. ''ఎవరిపుడు? యమదూతలు పిలుస్తున్నారా? ఎవరనుకున్నావు?

గట్టిగారలుస్తున్నాడనుకున్నాడు హరి. అతని చెవులు నిప్రాణమే కదిలాయి.

పుల్లీ ఏడుస్తూ పిలుస్తున్నదాను. ఈ సారి హరి కళ్ళు ఎత్తి చూశాడు. పులిక్కి పడ్డాడు.

''పర్మెటు శ్రీ ఇంత అందమా? వెరీ బ్యూటీ ఫుల్, వెరీ స్మార్ట్''.

హరికి విషా అంతా దిగిపోయింది. కుర్చీలో సరిగా కూర్చుని ఆమె వైపు చూశాడు.

అంత అందమూ తనకు ఎదురుగా నిలచి తమ్ముడు కోసం దీనంగా అర్థిస్తున్నది.

''ఇప్పుడేనిలుకుమ్మాయ్. డాక్టరు గారు రెస్టు తీసుకోనీ కొంచెం. కాసేపు వుండి వస్తారులేవెళ్ళమ్మా.''

నారాయణ మాటతిని బయటకు ఏంపాలని చూస్తుంటే డాక్టరే అడ్డుకున్నాడు.

''నో నో, అలాకాదు. సంగతేమిటోతెలుసుకుందాం. ఎవరి కమ్మా జబ్బు''?

కళ్ళల్లో నీళ్ళు పురుతున్నాయి మాలతికి. కాస్తనిలదొక్కుకుని చెప్పింది. ''మా తమ్ముడి కండీ. కడుపు నొప్పి వంతులబాధా, గిల గిల్లాడి పోతున్నాడు. మాటాన్నా లేదు. మాఅమ్మ ఏడుస్తున్నది.''

''ఈ అమ్మాయి ఎవరో కనుక్కున్నారా? మనదాను కూతురు. అయితే అమ్మాయి పీ నాన్న శ్రీ లేడా ఏమిటమ్మా?''

తల వంచు కుని లేడన్నట్లు తల వూపింది మాలతి.

''వూ, అయితే పేకాటకు వూళ్ళమీద పడ్డాడన్నమాట.

[illegible] మౌనంగా వూరుకుంది.

హరి కుర్చీలోనుండి లేచి నిలబడ్డాడు. అతని కాళ్ళు తడబడు తున్నాయి. మరోకరు మంకరదూ అయితే వెళ్ళివాడుకాదు. కాని జబ్బు చేసిన కుర్రవాడు తన పేకాట మిత్రుడు దానుకొడుకు. లాస్టు ఆపరంజి బొమ్మలాంటి దానుకూతురు కళ్ళనీళ్ళు చూడలేక పోతున్నాడు.

టవునుకు వెళ్ళి మూడురోజులయింతర్వాత కాని తిరిగి రాలేకపోయాడు హరి.

నిజంగా హరికి బస్తీకి వెళ్ళాలని లేదు. కాని నారాయణ ఒక పట్టాన విడిచి పెట్టలేదు.

పట్నంలో మంచి హుషారైన పేకాట చూపిస్తానన్నాడు. సినిమాలు కొత్తవి వచ్చాయని వూరించాడు. నిషాలో వడి కొట్టుకుంటున్న హరి అప్రయత్నంగానేనారాయణను అనుసరించాడు.

మూడవ రోజు 11 గంటలకు ఇంటికి రానానే మనుషులు ఆదుర్దాగా అతని కోసం ఎదురు చూస్తున్నారు.

దానుకొడుకు చావు బ్రతుకులలో వున్నాడట. దానింకా రానుండి రాలేదు. అసలే వూరు వెళ్ళాడో కూడా తెలియదుట. ఇపుడు నిషాలో లేడు హరి. తన తన మిత్రుడు దాను కోడుకునా తాను విడిచి పెట్టి వెళ్ళింది?ఏ భూతం తన్నా వేశించింది? ఆ పిల్ల వాడిని పరీక్షించినపుడే తన కనుమానం గావుంది. అపెండిసైటిస్ అవుతుందేమోనని. కాని సరిగా పరీక్షించ లేదు. ఆల్రాబీనస్ మాత్ర ఇచ్చి వూరుకున్నాడు. తానసలు పరీక్షించేస్థితి లోలేడు. ఎంత దురదృష్టం?

ఇప్పుడింకా సమయం మించి పోలేదు.

బట్టలు హార్బుకుని పెడికల్ బాగ్‌తీసుకుని బయలుదేరాడు హరి.

రెండు వీధుల కవతలవున్న ఇంటికి నాలా గంగల్లో చేరుకున్నాడు.

కాని అక్కడికి వెళ్ళగానే చూసిన దృశ్యం అతన్ని అతః పాతాళానికి క్రుంగ దీసింది.

బయట పలుగురు ముగ్గురు కూర్చుని వెదురు బద్దెలతో పడెలు తయారు చేస్తున్నారు.

వుండీ వుండీ లోపలినుండి ఏడ్పు విన్పిస్తున్నది.

అప్రయత్నంగా లోపలికి వెళ్ళాడు హరి. మొహం నిండా ముసుగుకప్పి వున్న శవం కనిపించింది. హరి కాళ్ళు అక్కడేఆగిపోయాయి.

అతన్ని చూసి అందరూ తలలు వంచుకున్నారు. ఎవ్వరూ పలకరించలేదు.

మాలతి మాత్రం ఎర్రని కన్నులతో అతని వైపు చూసింది.

'' మాతమ్ముణ్ణి నువ్వే చంపావు నువ్వే''

మాలతి కన్నుల నుండి అగ్ని జ్వాలలు దూసుకు వస్తున్నాయి.

క్రుంగి పోయాడు హరి.

''అవును నిజం. నసే చంపాను నా వ్యామోహమే కుర్రవాడి దానికి కారణం. అతని మనస్సు గోషిస్తున్నది.

ఇంకెప్పుడూ ఇలా చేయకూడదు త్రికరణ శుద్ధిగా ఇలా చేయరాదు. మనస్సులోనే వాపోయాడు హరి. కాని ఏమిలాభం? చేతులు కాలిన పిమ్మట ఆకులు పట్టుకున్నందుకు మంచింది.

పుస్తకపరిచయం

పోతన్నగారి సహజపాండిత్యము

శ్రీ తుమ్మజుపల్లి రామలింగేశ్వరరావుగారు దీనినిరచించిరి.దీనిమూల్యమెనుండురూపాయలు. ప్రాప్తిస్థానము—వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు, మదరాసు—1.

ఇది శ్రీరామలింగేశ్వరరావుగారి సహజ విమర్శ గ్రంథము. ఈ గ్రంథమునందుపాండిత్య మనగానేమో చక్కగా నిర్వచించి, పోతనామాత్య లావదమును పూర్తిగా గ్రావ్యము చేసికొని సదుద్దేశ్య పూర్వకముగా వాడియుండి రని శ్రీరావుగారు సోదాహరణముగా వివరించిరి. ఈ గ్రంథము రామలింగేశ్వరరావుగారి బహుముఖ శాస్త్ర పరిజ్ఞానమున కొక దర్పణ మని చెప్పక తప్పదు. పోతనామాత్య నిరచితము లైన భాగవతాదికల యందలి, దేవతాస్తుతి పద్యములలో నిగూఢమై, భావగర్భితమై, రసస్ఫోరకములైన వానిని వివరించి పోతనామాత్య పాండిత్య ప్రకర్షకు మచ్చు తునకలుగా యెత్తి చూపబడినవి. గోపికాగీత, రుక్మిణీ కల్యాణాది ఘట్టముల యందలి కొన్ని పద్యములనుదహరించి, గ్రంథకర్తలు, సహజ పాండిత్యమన నేమో చవిచూపించియున్నారు.వ్రాతి, స్మృతి, పురాణ, ఉపనిషత్, మంత్ర శాస్త్ర బ్రహ్మసూత్రముల నుండి యుద్ధరించబడిన కొన్ని శ్లోకములు పోతన్నగారి పాండిత్యమునేగాక, రావుగారి పాండిత్యమును గూడ నిర్దుష్టముగా తెలుపు చున్నవి. బ్రహ్మపాక్షాత్కారము, పోతన్నగారి సహజపాండిత్యము చక్కగా సమన్వయింప బడినవి.పోతన్నగారి భాగవత ప్రభావము భారతమున, రాష్ట్రీ తరులపై యెట్టి శక్తి కల్గియున్నదో చక్కగా వివరింప బడినది. ఇది తప్పక చదివియానందింపదగినది గ్రంథము. ఈ గ్రంథమును వెలువరించి ప్రజాలోకమునకెల్ల శ్రీరావుగారు మహోపకారమొనర్చియుటలోసందే యము లేదు.

యోగఫలం

(మాస పత్రిక, సంపాదకులు : శ్రీ ఎ. ఎస్. ఆర్. రామచంద్ర మూర్తి, హైదరాబాద్—27, వెల : రు. 1—25 పై.) ఈ పత్రిక రెండవ సంచిక. ఇది జాతరాల గురించి, సామూహికం గురించి ప్రథమపు టమ్యాయాలు తెలుసుకోగోరేవారు ఈ పత్రికను తప్పక చదవడం మంచిది.

మనలో మాట

(5 వ పేజీ తరువాయి)

లేక మీరు ఎవర్నయినా అనబట్టినీ అనలేదో — అలాంటి బాధ అయిపుంటుంది. లేకపోతే !

మీరు రాసిన అస్సైన్‌మెంట్‌కి మంచి మార్కులు రాలేదు — యెందుకంటే మీస్టారు చెప్పిన విషయాల్ని మీరు సరిగ్గా అవగాహన చేసుకో లేదు.

లేక మీరూ మీ స్నేహితురాలికీ ఏదో అర్గ్యుమెంటు వచ్చింది. (మీరు స్థిమితంగా ఆలోచించుకుంటే బహుశా మీ రిద్దరూ ఒకే విషయాన్ని బలపరుస్తూండవచ్చు.)

లేక మీరు గంటసేపూ శ్రద్ధగా విన్న లెక్చరర్ ఏం చెప్పాడో తెలియక పత మత మవుతూండవచ్చు.

లేకపోతే టెక్స్టుబుక్‌లో చాప్టర్ పూర్తిగా చదివేసినా ఒక్కముక్క కూడా బుర్రకెక్కకపోలు ఉండవచ్చు.

ఇలాగే మనకు వెన్నో విధాల బాధ కలిగిస్తూంటుంది ఈ మాయాదారి భాష.

''యెవరూ మన్ను అర్థం చేసుకోరు'' అన్న డైలాగ్ మనము తరచూ వింటూంటాము. అంటే ''నేను చెప్పాది సరిగ్గానే చెబుతున్నాను. వినేవాళ్లదే లోపం. వాళ్లకి అర్థం చేసుకునే తెలివి లేదు'' అని వాపోతుంటారు ఇలాంటి వాళ్లు.

అర్థా, కోడళ్లూ, భార్య, భర్తలు, బావమరదులు ఉద్యోగాలందుకుని తమమధ్య దేశాలు సృష్టించుకోవడం మనంచూస్తూ ఉంటాం.

చంటిపిల్లలకి భాష రాకపోయినవాళ్లకి ఏమికావాలో యెందుకేడుస్తున్నారో తెలుసుకోలేకపోయిన మనము ఒక్క పొట్టల్ని అర్థంచేసుకోవ్వక శక్తిని కోల్పోవడం ఆశ్చర్యం కదూ !

--బి. విజయలక్ష్మి

మీరు బలహీనముగా వున్నప్పుడు, మీకు దగ్గు జలుబులు వదిలేటట్లు కనిపించదు

దీనికి పరిహార మేమిటంటే, దగ్గు జలుబులను ఎదుర్కొనేటప్పుడే, శరీరపు రోగనిరోధక శక్తిని పెంపొందించాలి. ఎర్ర లేబుల్ కల వాటర్‌బరీస్ కాంపౌండ్ మాత్రమే ఈ రెండు పనులను ఒకే సమయములో చేయగలదు. అది దగ్గు జలుబులకు ఉపశమనము కలిగిస్తుంది మరియు బలహీనతను పోగొట్టి శక్తిని పెంపొందించును. ఇప్పుడు 2 సైజులలో లభిస్తోంది.

శక్తి, ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు...

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎర్ర లేబుల్

అత్యంత నమ్మకమైన కుటుంబ టానిక్

వార్నర్-లాంబెర్ట్ వారి ఉత్కృష్టమైన తయారీ





టివియస్ ఒప్రెడింగ్
మీ టైరులకు సరికొత్త కళ
సరికొత్త మనుగడ
ఇస్తుంది

టివియస్ రిట్రెడులు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త దానిని అందగింపజేయటానికే కాదు, విశిష్టతమమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతి టైరూకూడా ట్రెడ్‌ను వదులుచేసే ఇసుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యులు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ స్యామిల్ బ్యాన్‌ను తమంతట తామే స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిట్రెడ్డులు ఇతరవాటికంటే మీరు వెచ్చించే ప్రతి ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్

బెంగళూరు-కోయంబత్తూరు-సలెమ్(సేలం)-మదరాసు- పుదుక్కోట్టై-సేలం-కిందరాబాదు-తిరునల్వేలి-విజయవాడ.

TVS వారు టివియస్ [illegible]

మంచి అందం—మంచి బ్లేడు...

సిల్వర్ ప్రిన్స్
వజ్రంలాంటి అందుకలిగి యుండుటచే సుఖంగా హాయిగా క్షవరం చేసుకొనటానికి ఉపకరిస్తుంది

బ్లేడ్ ప్రచండతముతోని మూతన పాంతేక కాలిప్పటుల సనుసరించుట వలన సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్ లెస్ స్టీలు అందం చాల కాలం పేరునుగా, ప్రకాశ వంతముగా యుండును. వజ్రపుటంచు మీ రెక్కిళ్ళపై ఏ విధమయిన మచ్చలు లేకుండ చేయును. గెడ్డము చేసుకొనుట ఒక ఆనందదాయకమైన కార్యక్రమముగా రూపొందును.

సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్ లెస్ తో ఈ రోజే ప్రయత్నించండి ఇది లేకుండ ఇన్ని దినములు, ఏవిధముగ గడిచెనా అని ఆశ్చర్యపోతారు.

Grant 2 TL